సాక్షి
వైఎస్‌ఆర్ జిల్లా
గురువారం । 9 । మే । 2024



వైభవం.. అష్టోత్తర కలశాభిషేకం
పుష్పగిరి లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో అష్టోత్తర కలశాభిషేకాన్ని బుధవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. -8లో



అండగా ఉంటాం...
ఎవరి బెదిరింపులకు భయపడకుండా ఓటు హక్కు స్వేచ్ఛగా వినియోగించుకోవాలని, తాము అండగా ఉంటామని ఎమ్మెల్యే రవీంద్ర నాథ్ రెడ్డి, సాయినాథ శర్మ తెలిపారు. -8లో

గరిష్టం/కనిష్టం
37.4/22.8

వాతావరణం
జిల్లాలో బుధవారం 22.8-37.4 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. గంటకు 4.3 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచాయి.
-కడప అగ్రికల్చర్

న్యూస్‌రీల్

ఐటీఐలలో అడ్మిషన్లు ప్రారంభం

కడప కోటిరెడ్డిసర్కిల్: జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు ఐటీఐలలో 2024–25 విద్యా సంవత్సరానికి సంబంధించి అడ్మిషన్ల ప్రక్రియ ఈనెల 9వ తేది నుంచి ప్రారంభమవుతుందని ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ జ్ఞానకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. టెన్త్, ఇంటర్, డిగ్రీ పాస్/ఫెయిల్ అయిన విద్యార్థులు అడ్మిషన్స్‌కు అర్హులని పేర్కొన్నారు. అడ్మిషన్లు 10వ తరగతి మార్కుల ఆధారంగా మెరిట్, రిజర్వేషన్ ప్రాతిపదికన సీట్లు కేటాయిస్తామని వివరించారు. విద్యార్థులు పదవ తరగతి మార్కుల జాబితా, కుల ధృవీకరణ పత్రం, టీసీ, ఆధార్‌కార్డు, ఫొటో, మెయిల్ ఐడీ, పర్మినెంట్ సెల్ నెంబరుతో దగ్గరలోని ప్రభుత్వ ఐటీఐ వద్దకు వెళ్లి ఐటీఐ.ఏపీ.జీఓవీ.ఇన్ వెబ్‌సైట్‌లో ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని వివరించారు.

పాలిసెట్ ఫలితాలు విడుదల



మద్దూరి హరీశ్వర్



ములపాకు శ్రీవాణి

కడప ఎడ్యుకేషన్: పాలిటెక్నిక్ కళాశాలల్లో ప్రవేశం కోసం ప్రభుత్వం నిర్వహించిన పాలిసెట్–2024 ప్రవేశ ఫలితాలు విడుదలయ్యాయి. మూడేళ్ల పాలిటెక్నిక్ డిప్లమా కోర్సుకు సంబంధించి జిల్లావ్యాప్తంగా ఏప్రిల్ 27వ తేదీ కడప, ప్రొద్దుటూరులలోని 16 కేంద్రాలలో నిర్వహించిన పాలిసెట్ పరీక్షలకు 7091 మంది హాజరుకాగా 6042 మంది పాసై 85.21 శాతం ఉత్తీర్ణతను సాధించారు. బాలురకంటే బాలికలో అధికశాతం ఉత్తీర్ణతను సాధించారు. ఇందులో ఖాజీపేట మండలం రంగాపురం గ్రామానికి చెందిన మద్దూరి హరీశ్వర్ 120 మార్కులకుగాను 117 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో 84వ(జిల్లా ఫస్ట్ ర్యాంకు) ర్యాంకును సాధించి జిల్లా టాపర్‌గా నిలిచాడు. అలాగే ఆదే మండలం బక్కాయపల్లె గ్రామానికి ములపాకు శ్రీవాణి 116 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో 128 ర్యాంకు, జిల్లాలో ద్వితీయ స్థానంలో నిలిచారు.

పచ్చకుట్రలను తరిమికొడదాం

- పులివెందుల ప్రజల రుణం ఏం చేసినా తీర్చుకోలేనిది
- పులివెందుల అంటే అభివృద్ధికి చిరునామా
- కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి



పులివెందుల పట్టణంలో నిర్వహించిన బహిరంగ సభకు హాజరైన జనసందోహం



మాట్లాడుతున్న కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి

పులివెందుల: పులివెందుల అభివృద్ధికి చిరునామా .. ఆత్మగౌరవాన్ని చాటి చెప్పిన నేల ఇది.. కుట్రలు, కుతంత్రాలను చేధించి నిలబడేది పులివెందుల అని, అటువంటి పులివెందుల గడ్డ మీద నుంచి 45 ఏళ్లుగా వైఎస్ కుటుంబాన్ని ఆదరిస్తున్న పులివెందుల ప్రజల రుణం తీర్చుకోలేనిదని ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన పులివెందుల పాత ఆర్టీసీ బస్టాండు సర్కిల్ నుంచి స్థానిక వెంకటేశ్వరస్వామి గుడి వరకు మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, డాక్టర్ ఈసీ దినేష్‌రెడ్డి, అభిషేక్‌రెడ్డి, కిరణ్‌కుమార్‌రెడ్డి, దుష్యంత్‌రెడ్డి, గండ్లూరి శివారెడ్డి తదితరులతో భారీ రోడ్‌షో నిర్వహించారు. ఈ రోడ్‌షోకు అడుగడుగునా ప్రజలు బ్రహ్మరథం పట్టారు. అనంతరం వెంకటేశ్వరస్వామి గుడి వద్ద జరిగిన బహిరంగసభలో ఎంపీ అవినాష్‌రెడ్డి మాట్లాడుతూ జగనన్నకు పులివెందులపై ఎంత ప్రేమంటే గడిచిన ఐదేళ్లలో ఈ విషయాన్ని తాను దగ్గరుండి గమనించానన్నారు. ఈ ఐదేళ్లలో పులి వెందుల నియోజకవర్గం అన్ని రకాలుగా అభివృద్ధి చెందిందన్నారు. మహానేత వైఎస్సార్ మరణం తర్వాత వచ్చిన పాలకులు పులివెందులను పూర్తిగా నిర్లక్ష్యం చేశారన్నారు. ఇప్పుడు తిరిగి మన నాయకుడు జగనన్న సీఎం అయ్యాక పులివెందులను గుండెల్లో పెట్టుకుని చూసుకున్నాడన్నారు. పులివెందుల రింగ్‌రోడ్డు, అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం, మెడికల్ కళాశాల, పులివెందుల రాణితోపు, రింగ్‌రోడ్డు అభివృద్ధి, గరండాలవంక, ఉలిమెల్ల లేకవుట్, పులివెందుల సర్కిళ్లు ఇలా ఎన్నో విధాలుగా పులివెందుల అభివృద్ధి చెందిందన్నారు. వైఎస్సార్ హయాంలో గోవిందరాజ స్పిన్నింగ్ మిల్, పులివెందుల పాలిమర్స్ తెస్తే....జగనన్న ముఖ్యమంత్రి అయ్యాక ఆదిత్య బిర్లా, అపాచీ వంటి పరిశ్రమలు తెచ్చారన్నారు. అభివృద్ధి కొనసాగాలంటే జగనన్న మళ్లీ సీఎం కావాల్సిన అవసరముందన్నారు.

అబద్ధపు హామీలతో చంద్రబాబు
తెలుగుదేశం పార్టీ నాయకుడు చంద్రబాబు 2014లో ఇదే కూటమితో ఆరోజు ఎన్నో అబద్ధపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారన్నారు. ఎన్నికలయ్యాక అధికారంలోకి వచ్చి హామీలన్నీ గాలికి వదిలి వేశారన్నారు. మళ్లీ నేడు ఆదే కూటమితో ప్రజలకు అబద్ధపు హామీలు ఇస్తున్నారన్నారు.

పోలింగ్ శాతం తగ్గించేందుకు టీడీపీ కుట్ర
పులివెందుల అసెంబ్లీ స్థానానికి 27 మంది నామినేషన్లు వేయడం జరిగిందన్నారు. అందులో 18 మంది టీడీపీకి చెందిన వారు స్వతంత్రులు, వివిధ పార్టీల అభ్యర్థులుగా నామినేషన్లు వేశారన్నారు. వీరంతా టౌన్‌లో అల్లర్లు సృష్టించి గొడవలు పడి ప్రజలను భయభ్రాంతులకు గురి చేసి పోలింగ్ శాతం తగ్గించాలని కుట్ర పన్నుతున్నారన్నారు. వీరి ఆలోచనలు ఎంత దారుణంగా ఉన్నాయో ప్రజలు గమనించాలన్నారు. ప్రజలు స్వేచ్ఛగా ఓటుహక్కు వినియోగించుకోవాలని ఎంపీ ప్రజలను కోరారు.

సింహాద్రిపురం: పులివెందుల అంటేనే బ్రాండ్.. నమ్మకం.. భరోసా అని.. కుట్రలు, కుతంత్రాలు చేసేవారిని తరిమికొట్టే శక్తి ఇక్కడి జనాలకు ఉందని ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన సింహాద్రిపురంలో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా జగనన్న ఐదేళ్ల పాలన సాగిందని.. సంక్షేమ ప్రదాత జగనన్నను మళ్లీ రెండోసారి సీఎంగా ఆశీర్వదించాలని ప్రజలను అభ్యర్థించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గండికోట నుంచి పైడిపాలెం, అక్కడి నుంచి చిత్రావతి డ్యాములకు నీరు నింపారన్నారు. 18 మాసాలుగా వర్షాలు పడకపోయినా ఇబ్బందులు కలగకపోవడానికి కారణం అప్పట్లో వైఎస్సార్ చేసిన అభివృద్ధి, ప్రస్తుత సీఎం వైఎస్ జగన్ చేసిన పనులే కారణమని వివరించారు. 2019 గండికోటలో 7టీఎంసీల నీరు నింపడానికి వీలు లేకపోవడంతో రూ.900కోట్లతో ఆర్‌అండ్ఆర్ ప్యాకేజీ చెల్లించి ఆ గ్రామాలను ఖాళీ చేయించి 2021లో 27టీఎంసీలు నీరు నింపడానికి వీలు కల్పించారన్నారు. అలాగే పైడిపాలెం ప్రాజెక్టు కింద ముంపు గ్రామాలకు రూ.32కోట్లు నష్టపరిహారం అందించారని గుర్తు చేశారు. మండలం చుట్టూ రింగురోడ్డు వేస్తారా అంటూ మీకు రింగు వేయడానికి ప్రయత్నం చేస్తున్న పచ్చబ్యాచ్ మాటలు నమ్మొద్దన్నారు.

లింగాల: లింగాల రోడ్‌షోలో ప్రజలనుద్దేశించి ఎంపీ మాట్లాడుతూ కృష్ణాజలాలను సీబీఆర్‌కు తీసుకురావడంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చేసిన కృషి ఎనలేనిదన్నారు. 2020లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత సీబీఆర్‌లో నాలుగు మునక గ్రామాలకు రూ.240 కోట్లు చెల్లించి క్లియర్ చేశారన్నారు. 2020 నుంచి సీబీఆర్‌లో 3సార్లు 10 టీఎంసీల నీటిని నిల్వ చేయడం జరిగిందన్నారు. 2023లో 10టీఎంసీల నీటిని నిల్వ ఉంచడం వల్ల ఇంతటి అనావృష్టిలోనూ త్రాగు, సాగునీటికి ఇబ్బంది లేకుండా ఉందన్నారు. ఇప్పటికీ సీబీఆర్‌లో 4.5 టీఎంసీల నీరు నిల్వ ఉందన్నారు. దీంతో నియోజకవర్గానికి నీటి సమస్య లేకుండా పోయిందన్నారు. చంద్రబాబు ఎన్నికల సందర్భంగా ప్రజలకు అందాల్సిన పథకాలను అడ్డుకుంటున్నారన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ ముందు బటన్ నొక్కిన ఈబీసీ నేస్తం, చేనేత నేస్తం, ఇన్‌పుట్ సబ్సిడీ వంటి పథకాలను ప్రజలకు అందకుండా చేశారన్నారు. దీనిపై కొందరు కోర్టుకు వెళ్లారని, కోర్టు నుంచి తీర్పు సానుకూలంగా వస్తే 48గంటల్లో ఆయా పథకాలకు సంబంధించిన లబ్ధిదారులకు డబ్బు జమ చేయడం జరుగుతుందన్నారు. లేదంటే తిరిగి వైఎస్ జగన్ ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసిన వారం రోజుల్లో ఈ పథకాలకు సంబంధించి డబ్బులు జమ చేయడం జరుగుతుందన్నారు.

నేషనల్ హైవేలకు జగనన్న కృషి
పులివెందుల ఊరు చుట్టూ నేషనల్ హైవే కోసం జగనన్న ఢిల్లీకి వెళ్లిన ప్రతిసారి గడ్కరి దృష్టికి తీసుకువచ్చారన్నారు.పులివెందుల-బెంగుళూరు, పులివెందుల-విజయవాడ హైవే పనులు కొనసాగుతున్నాయన్నారు. మరోవైపు ప్యారలాల్‌గా పులివెందుల-బెంగుళూరు పనులు జరుగుతున్నాయన్నారు. ఇవన్నీ పెద్ద ఎత్తున పులివెందుల ఊరు చుట్టూ జరుగుతున్నాయన్నారు. కడప-బెంగుళూరు రైల్వేలైన్ పనులు నత్తనడకన సాగుతున్నాయని, 15 ఏళ్లుగా పనిచేసినా 245 కిలోమీటర్లకు సంబంధించి 27 కిలోమీటర్లు మాత్రమే పూర్తయిందన్నారు. దీనికి కారణం భూ సేకరణకు రైల్వేశాఖ ఇచ్చే డబ్బులు చాలా తక్కువని తెలిపారు. పెండ్లిమర్రి వరకు అయిపోయిన లైన్‌ను పెండ్లిమర్రి-పుట్టపర్తి వయా పులివెందులకు తీసుకు వెళ్లాలని కేంద్రానికి లేఖ రాయడం జరిగిందన్నారు. అదేవిధంగా పెండ్లిమర్రి-పుట్టపర్తి లైన్‌కు ముద్దనూరు నుంచి కూడా ఒక లైన్‌వేసి పులివెందులకు కలుపాలని విన్నవించారన్నారు. ముద్దనూరు ప్రాంతంలో సిమెంటు పరిశ్రమలు ఉండడం వల్ల ఇది రైల్వేశాఖకు ఎంతో ఆదాయం తెస్తుందన్నారు. ఇవన్నీ జరిగితే మన ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. కొప్పర్తిలోని కారిడార్ 6600 ఎకరాల్లో నిర్మిస్తున్నారని, అందులో లక్ష మంది పనిచేయాలని జగనన్న ఆశయమన్నారు. బ్రహ్మంసాగర్ నుంచి కొప్పర్తికి నీరు అందించే పనులు కూడా జరుగుతున్నాయన్నారు. జమ్మలమడుగులో ఉక్కు పరిశ్రమ వల్ల 25 వేల మంది ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు.

మేమంతా సిద్ధం సభాస్థలి పరిశీలన



ఏడు రోడ్ల కూడలిలో సీఎం సభా స్థలిపై చర్చిస్తున్న సీఎం ప్రోగ్రాం కో ఆర్డినేటర్ తలశిల రఘురాం, డిప్యూటీ సీఎం,మేయర్

కడప కార్పొరేషన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఈనెల 10వ తేది సాయంత్రం 4 గంటలకు కడప లో నిర్వహించబోయే 'మేమంతా సిద్ధం'కు సంబంధించి సభాస్థలిని ఎమ్మెల్సీ, సీఎం ప్రోగ్రాం కో ఆర్డినేటర్ తలశిల రఘురాం, వైఎస్సార్‌సీపీ రీజనల్ కో-ఆర్డినేటర్ కె. సురేష్ బాబు, ఉప ముఖ్యమంత్రి అంజద్‌బాషా, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎంవీ రామచంద్రారెడ్డి పరిశీలించారు. గోకుల్ సర్కిల్, ఏడు రోడ్ల కూడలి, క్రిష్ణా సర్కిల్ ప్రాంతాల్లో అనువైన స్థలాన్ని ఎంపిక చేసేందుకు వీలుగా వారు ఆయా ప్రాంతాలను పరిశీలించారు. సభా వేదిక, అన్ని వైపుల నుంచి జనం వచ్చి పోయేందుకు వీలుగా ఉన్న ప్రదేశంపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఏపీ సోషల్ వెల్ఫేర్ బోర్డు ఛైర్మెన్ పులి సునీల్ కుమార్, వైఎస్సార్‌సీపీ నాయకులు పి. జయచంద్రారెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, ఉమైర్, మునిశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అకాల వర్షం... అపారనష్టం

- జిల్లాలో వీచిన గాలులు, వర్షంతో నేలకొరిగిన ఉద్యాన పంటలు
- జిల్లా వ్యాప్తంగా 456.75 ఎకరాల్లో దెబ్బతిన్న ఉద్యాన పంటలు
- పలు చోట్లు నేలకొరిగిన విద్యుత్తు స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్స్
- పలు చోట్ల వర్షానికి తడిసిన వరిధాన్యం



కాశినాయన మండలం నార్వకాటిపల్లెలో గాలుల ధాటికి నేరకొరిగిన అరటిపంట



సింహాద్రిపురం మండలం లోమడ గ్రామంలో నేలకొరిగిన వేపచెట్టు

కడప అగ్రికల్చర్: అకాల వర్షం అన్నదాతకు అపారనష్టాన్ని మిగిల్చింది. పంట దిగుబడి చేతికొచ్చే సమయంలో కురిసిన వర్షం రైతన్న ఆశలపై నీళ్లు చల్లింది. జిల్లా వ్యాప్తంగా మంగళవారం అర్ధరాత్రి 12 గంటలకు నుంచి దాదాపు గంట సేపు ఉరుముల, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. దీంతో రైతులకు అపారనష్టం వాటిల్లింది. ముఖ్యంగా వ్యవసాయ, ఉద్యాన పంటలకు సంబంధించి పంట దిగుబడి చేతికొచ్చే సమయంలో వచ్చిన గాలి, వానలతో పంటలన్నీ దెబ్బతిన్నాయి. వేసవిలో సాగు చేసిన నువ్వు, దోస పంటలు కూడా దెబ్బతిన్నాయి. ఇక అక్కడక్కడ నూర్పులను చేసి పొలాల్లో ఆరబెట్టుకున్న వరిధాన్యం, నువ్వులు, వేరుశనక్కాయలు వర్షానికి తడిచిముద్దయినట్లు పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే జిల్లాలోని పలు మండలాల్లో అరటి,నిమ్మ, మామిడి, మునగ పంటలు బాగా దెబ్బతిన్నాయి. అరటి రైతులకు కొలుకోలేని దెబ్బతగిలింది. వ్యవసాయ బోర్లకు సంబంధించిన పలు చోట్లు ట్రాన్సుఫార్మర్లు, స్తంభాలు నేలకొరిగాయి.

దెబ్బతిన్న ఉద్యాన పంటల వివరాలు ఇలా..
జిల్లాలోని ఉద్యాన పంటలకు సంబంధించి సికెదిన్నె, సిద్దవటం, గోపవరం ఖాజీపేట, ఒంటిమిట్ట, కాశినాయన, కలసపాడు, సింహాద్రిపురం మండలాల పరిధిలో 208 మంది రైతులకు సంబంధించి 456.75 ఎకరాల్లో (182.70 హెక్టార్లలో) ఉద్యాన పంటలు దెబ్బతిన్నాయి. సీకేదిన్నె మండల పరిధిలో 5.80 హెక్టార్లలో అరటిపంట, సిద్దవటంలో 3 హెక్టార్లలో అరటి, గోపవరం మండలంలో రెండు హెక్టార్లలో మామిడిపంట, ఖాజీపేట మండలంలో 80 సెంట్లలో అరటి, 1.20 హెక్టార్లలో మునగపంట, ఒంటిమిట్ట మండలంలో 2 హెక్టార్లలో అరటి, కాశినాయన మండలంలో 156.30 హెక్టార్లలో అరటి, రెండు హెక్టార్లలో నిమ్మపంట, కలసపాడు మండలంలో 5.60 హెక్టార్లలో అరటి, సింహాద్రిపురం మండలంలో 4 హెక్టార్లలో అరటి పంటలు దెబ్బతిన్నట్లు ఉద్యానశాఖ అధికారులు ప్రాథమికంగా పంటనష్టాన్ని గుర్తించారు.

కాశినాయన మండలంలో...
జిల్లాలోని కాశినాయన మండలంలో అత్యధికంగా 173 మంది రైతులకు సంబంధించి 156.30 హెక్టార్లలో అరటిపంట దెబ్బతింది. అలాగే ఆదే మండలంలో పలు చోట్లు విద్యుత్తు స్తంభాలు, ట్రాన్స్‌పార్మర్లు గాలి దాటిని నేలకోరిగాయి. దీంతోపాటు ఖాజీపేట మండలం పాటిమీదిపల్లెలో ట్రాన్సుపార్మర్‌కు అర్త్ ఫెయిల్ కారణంగా అధిక వోల్టేజీ విద్యుత్తు సరఫరా అయింది. దీంతో ఇళ్లలోని ఫ్రిజ్జులు, కూలర్లు, ఫాన్లులతోపాటు పలు ఎలక్ట్రానిక్ వస్తువులు దెబ్బతిన్నట్లు గ్రామస్తులు తెలిపారు.

ఎండల నుంచి ఉపశమనం
నెల రోజులుగా కాస్తున్న ఎండలకు ఉక్కిరి బిక్కిరి అయిన జనాలకు మంగళవారం రాత్రి కురిసిన వర్షంతో కాసింత ఉపశమనం లభించింది. ఉదయం 9 గంటల నుంచి సాయంత్ర 5 గంటల వరకు ఎండలు తీవ్రంగా ఉండటంతో జనాలు బయటకు రావాలంటే హడలి పో యారు. దీంతోపాటు ఎండల తీవ్రత, వడగాల్పులతో ఇళ్లలో ఉన్న జనం సైతం ఉక్కపోతతో అవస్థలు పడ్డా రు. అలాంటిది ఒక్క వర్షంతో వాతావరణం చల్లబడి జ నాలు ఊపిరి పీల్చుకున్నారు. గత ఇరవై రోజుల నుంచి గరిష్ట ఉష్ణోగ్రతలు 40 డిగ్రీల నుంచి 46 డిగ్రీల మధ్య నమోదతూ తుండేవి. వర్షంతో ఒక్క సారిగా గరిష్ట ఉష్ణోగ్రతలు తగ్గి బుధవారం 37.4 డిగ్రీలు నమోదైయింది. రాజుపాలెంలో అధ్యధికంగా 95.8 మిల్లీమీటర్ల వర్షం కురవగా వేములలో అత్యల్పంగా 4 మిల్లీమీటర్ల వర్షం నమోదైయింది.

జిల్లావ్యాప్తంగా నమోదైన వర్షపాత వివరాలు
కడప అగ్రికల్చర్: రాజుపాలెం, 95.8, సిద్దవటం, 81.4, కడప 80.2, పోరుమామిళ్ల 78.4, దువ్వూరు 78.2,, చెన్నూరు 70.8, వల్లూరు 70.4, జమ్మలమడుగు 70.4, బిమఠం 68.2, పొద్దుటూరు 63.6, చాపాడు 61.0, సికెదిన్నె 60.4, అట్లూరు 58.2, అట్లూరు 58.2, కలసపాడు 57.2, గోపవరం 56.6, కమలాపురం 54.6, కాశినాయన 56.4, బికోడూరు 53.8, పెద్దముడియం 50.2, ఎర్రగంట్ల 50.0, మైదుకూరు 44.6, ఖాజీపేట 43.6, ఒంటిమిట్ట 32.2, మైలవరం 25.4, పెండ్లిమర్రి 19.4, తొండూరు 14.6, కొండాపురం 14.2, ముద్దనూరు 14.0, వేంపల్లి 13.2, వీఎన్‌పల్లె 10.4, సింహాద్రిపురం 9.6, పులివెందుల 7.0, చక్రాయపేట 6.0, వేముల 4.0 మి.మీటర్ల వర్షపాతం నమోదైంది.

విద్యుత్తుశాఖకు దాదాపు కోటి నష్టం.....
విద్యుత్తుశాఖకు దాదాపు కోటి రుపాయలు నష్టం వాటిల్లినట్లు ఆ శాఖ అధికారులు ప్రాథమిక నష్టాన్ని అంచనా వేశారు. ఇందులో భాగంగా 459 స్తంభాలు దెబ్బతినగా, 89 ట్రాన్సుపార్మర్లు, మరో 10.2 కిలోమీటర్లు మేర కండక్టర్ దెబ్బతిన్నట్లు తెలిపారు.

వైభవంగా అష్టోత్తర కలశాభిషేకం




వైద్యనాథేశ్వరుడికి తిరుచ్చి వాహన సేవ చేస్తున్న భక్తులు

యాళీ వాహనంలో దర్శనమిస్తున్న చెన్నకేశవుడు

వల్లూరు : పుష్పగిరి లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో అష్టోత్తర కలశాభిషేకాన్ని బుధవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. వేద పండితులు అఖిల్ దీక్షితులు ఉదయం స్వామికి విశ్వక్సేన పూజ, పంచామృతాభిషేకం, పారమాత్మిక హోమం నిర్వహించారు. 108 కలశాలను ఏర్పాటుచేసి నదీజలాలు, విశేష ద్రవ్యాలతో నింపి 108 మంది దేవతలను ఆవాహన చేశారు. అనంతరం కలశాలలోని ద్రవ్యాలతో శ్రీదేవి, భూదేవి సమేత చెన్నకేశవ స్వామి ఉత్సవ మూర్తులను అభిషేకించారు. రాత్రి యాళీ వాహనంపై స్వామిని కొలువుంచి గ్రామోత్సవం జరిపారు. వైద్యనాథేశ్వర స్వామి ఆలయంలో అర్చకులు శ్రీనివాస మూర్తి స్వామికి రుద్రాభిషేకం, శ్రీచక్ర సహిత కామాక్షీ దేవి అమ్మవారికి కుంకుమార్చన జరిపారు. తిరుచ్చి వాహన సేవ నిర్వహించారు. కాగా .. గురువారం ఉదయం లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో చందనోత్సవం నిర్వహించనున్నారు.

ఈత సరదా ప్రాణం తీసింది



మహిత (ఫైల్)

లింగాల : లింగాల మండలం తాతిరెడ్డిపల్లెలో ఈత నేర్చుకోవాలని చిన్నారి సరదా పడగా... ప్రమాదవశాత్తూ ఆమె ప్రాణం తీసింది. స్థానికుల వివరాల మేరకు.. తాతిరెడ్డిపల్లె గ్రామానికి చెందిన తోట రవీంద్రారెడ్డి, మంజుల దంపతుల కుమార్తె మహిత12) బుధవారం గ్రామంలోని చెరువులో ఈత నేర్చుకునేందుకు తోటి పిల్లలతో కలిసి వెళ్లింది. నడుముకు ఖాళీ క్యాన్ కట్టుకుని చెరువులో ఈత కొట్టేందుకు దిగారు. ఆ సమయంలో నడుముకు ఉన్న క్యాన్ ఊడిపోయింది. అక్కడున్న పిల్లలు, పెద్దలు చూస్తుండగానే భయానికి గురైన మహిత నీటిలో మునగగానే మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. కుమార్తె మృతిచెందడంతో తల్లిదండ్రులు శోకసంద్రంలో మునిగిపోయారు. గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

చెట్టుపై నుంచి జారిపడి జీవిత ఖైదీ మృతి

కడప రిమ్స్ పీఎస్‌లో కేసు నమోదు



ఉప్పర రంగయ్య (ఫైల్)

కడప అర్బన్ : కడప నగర శివారులోని పురుషుల కేంద్ర కారాగారంలో జీవిత ఖైదు అనుభవిస్తున్న ఉప్పర రంగయ్య అలియాస్ పూజారి (48)(సిటి నెం.7925) బుధవారం ఉదయం డైరీ షెడ్‌పై కూలిన చెట్టు కొమ్మలు తొలగించే క్రమంలో ప్రమాదవశాత్తూ జారిపడి మృతి చెందాడు. కడప కేంద్ర కారాగారం సూపరింటెండెంట్ ఐ.ఎన్.హెచ్. ప్రకాష్ ఫిర్యాదు మేరకు రిమ్స్ సీఐ కె.రామచంద్ర, ఏఎస్ఐ యోగా రాయల్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ సంఘటన వివరాలిలా వున్నాయి. సత్యసాయిజిల్లా అగలి మండలం హనుమాన్ పల్లెకు చెందిన ఉప్పర రంగయ్య అలియాస్ పూజారి(48) 2019 ఫిబ్రవరి, 2 నుంచి హత్య కేసులో జీవిత ఖైదు అనుభవిస్తున్నారు. అతని ప్రవర్తనను బట్టి సెమీ ఓపెన్ ఎయిర్ జైల్ ఖైదీ బృందంలో ఉంటున్నారు. మిగతా ఖైదీలతో కలిసి కడప కేంద్ర కారాగారం ఆవరణలో పాల డైరీ, గార్డెనింగ్ పనులకు వెళ్లేవాడు. ఈ క్రమంలో మంగళవారం రాత్రి కురిసిన భారీ వర్షాలతో కేంద్ర కారాగారం ఆవరణలో వున్న డైరీ షెడ్‌పై పెద్ద చెట్టు విరిగి కూలిపోయింది. దీంతో కొమ్మలను తొలగించేందుకు జీవిత ఖైదీ రంగయ్య, అతని బృందం చెట్టుపైకి ఎక్కారు. కొమ్మ జారి షెడ్‌పై పడటం, రేకు విరిగిపోవడంతో పూజారి కిందపడిపోయారు. కడప ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి (రిమ్స్)కు తరలించగా, చికిత్స పొందుతూ బుధవారం ఉదయం 10.56 గంటలకు అతను మృతి చెందాడు. మృత దేహాన్ని కడప రిమ్స్ మార్చురీలో వుంచారు. కేంద్ర కారాగారం అధికారుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ సంఘటనపై గురువారం కడప ఆర్డీఓ ప్రాథమికంగా మెజిస్టీరియల్ విచారణ తరువాత రిమ్స్ వైద్యులు పోస్టుమార్టం నిర్వహిస్తారు. మృతదేహాన్ని బంధువులకు అప్పగించనున్నారు.

విద్యుత్ షాక్‌తో ఎనుములు మృతి



విద్యుత్ షాక్‌తో మృతిచెందిన ఎనుములు

సింహాద్రిపురం : మండలంలోని కోరకుంటపల్లె గ్రామానికి చెందిన పాడి రైతు రామకృష్ణ యాదవ్ నాలుగు ఎనుములు పెట్టుకుని జీవనం సాగిస్తున్నాడు. బుధవారం ఎనుములను తోటలో వదలగా మేత మేస్తున్న సమయంలో భూమి మీద ఎర్త్ లైన్ తగిలి నాలుగు ఎనుములు మృత్యువాత పడ్డాయి. రూ.2.50 లక్షలు నష్టపోయినట్లు రైతు కన్నీటి పర్యంతమయ్యారు. విద్యుత్తు అధికారుల నిర్లక్ష్యమే కారణమని, నష్టపరిహారం అందించకపోతే విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద ధర్నాకు పూనుకుంటామని గ్రామస్తులు హెచ్చరించారు.

టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరిక



వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి

చింతకొమ్మదిన్నె : మండలంలోని రసూల్‌పల్లె, కొత్తపేట గ్రామాలకు చెందిన 70 కుటుంబాల వారంతా బుధవారం టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరిపోయారు. ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి వారికి కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలను చూసి వైఎస్సార్‌సీపీలో చేరామని పార్టీలో చేరిన మడక రామాంజనేయులు, బాలరాజు, చరణ్ తేజ, చిన్న రామాంజనేయులు, గోవిందు, రామచంద్ర, రాముడు, పెద్ద కొండయ్య, చిన్న కొండయ్య, నిత్య పూజ, సాయి, భద్ర, బొలిశెట్టి రవి, శ్రీను, హనుమంతు, వెంకటేష్, శ్రీను, జి.ఉదయ్ కిరణ్ రెడ్డి, నాగేంద్ర, రాము, వాసుదేవ, ప్రవీణ్, రాఘవేంద్ర, అనిల్, సుబ్బరాయుడు, సుబ్బారెడ్డి, రామచంద్రారెడ్డి, రమణారెడ్డి, కొండరాయుడు, సుబ్బారెడ్డి తదితరులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నరేంద్ర రెడ్డి, జనార్దన్ రెడ్డి, గుడా ప్రభాకర్ రెడ్డి, గుత్తిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, గజ్జల సుధాకర్ రెడ్డి, కష్ణయ్య, నారాయణరెడ్డి, వెంకట్ రెడ్డి, సురేంద్రరెడ్డి సుబ్బరాయుడు పాల్గొన్నారు.

గొల్లపల్లి నుంచి 20 కుటుంబాలు

జమ్మలమడుగు: మైలవరం మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన అన్నారెడ్డి రామకృష్ణారెడ్డి, చంద్రశేఖర్ పెద్దిరెడ్డి, సుదర్శన్‌రెడ్డిలతో పాటు 20 కుటుంబాలు బుధవారం వైఎస్సార్‌సీపీలో చేరాయి. శాసనసభ్యుడు డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి వారికి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అదే విధంగా జి.ఉప్పలపాడు గ్రామానికి చెందిన దంపెట్ల రామమోహన్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ధన్నవాడ మహేశ్వరరెడ్డి, వినయ్‌కుమార్‌రెడ్డి, చెన్నకేశవరెడ్డి, కొమెర్ల మోహన్‌రెడ్డి, రామాంజనేయులు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

నాగపట్నంలో 30 కుటుంబాలు

మైదుకూరు : ఖాజీపేట మండలం పత్తూరు పంచాయతీ నాగపట్నం గ్రామానికి చెందిన సారే రంగయ్య, సారే వెంకటేష్, సారే సుధాకర్, బాలినేని వెంకటయ్య, నల్లగొండ చెన్నప్ప నాయుడు, సూర్య రామ సుబ్బయ్య, నిగినేని రామారావు, దాసరి శ్రీను, సుబ్బారావు, రాజా నాయుడు, పెండ్లిమర్రి గంగాధర్, ప్రసన్న కుమార్, రెడ్డయ్య తదితర 30 కుటుంబాల వారు బుధవారం టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరారు. మైదుకూరులోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే రఘురామిరెడ్డి వారికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఏపీఐఐసీ డైరెక్టర్ డి.గంగాధర్ రెడ్డి, రెడ్యం వెంకటసుబ్బారెడ్డి, రాఘవరెడ్డి, రెడ్యం చంద్రశేఖర్‌రెడ్డి, మురళీమోహన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో ఎమ్మెల్యే రఘురామిరెడ్డి



పార్టీలోకి చేరిన గొల్లపల్లి వాసులు

అండగా ఉంటాం.. అధైర్య పడవద్దు..



పెద్దచెప్పలిలో వైఎస్సార్ సీపీలో చేరిన వారితో ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి



ఈడిగపల్లెలో పార్టీలో చేరిన వారితో రవీంద్రనాథ్‌రెడ్డి, సాయినాథ శర్మ

- పెద్దచెప్పలిలో 300 కుటుంబాల చేరిక
- ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి, సాయినాథ శర్మ

కమలాపురం : ఎవరి బెదిరింపులకు భయపడకుండా ఓటు హక్కు స్వేచ్ఛగా వినియోగించుకోవాలని, తాము అండగా ఉంటామని ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి, నియోజకవర్గ నాయకుడు సాయినాథ శర్మ తెలిపారు. మండలంలోని పెద్దచెప్పలిలో సాయినాథ శర్మ వర్గానికి చెందిన నాగరాజాచారి, గౌజ్‌లాజం, షకూర్, నామాజ రాజ, రమేష్, మహరాజ్, లక్షుమయ్య, ఏసురత్నం, శ్రీను,షక్షావలి, సాదక్‌వలి తదితర 300 కుటుంబాలు బుధవారం వైఎస్సార్‌సీపీలో చేరాయి. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ పెద్దచెప్పలికి తాగునీరు అందించే విషయం సీఎం దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకున్నామన్నారు. నియోజకవర్గంలో 6880 కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. త్వరలో జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తు కు ఓటు వేసి తనను, ఎంపీ అవినాష్ రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. సాయినాథ శర్మ మాట్లాడుతూ అభిమానంతో ఓటు సంపాదించుకోవాలేగాని, బెదిరింపు ధోరణిలో కాదన్నారు. వైఎస్సార్ సీపీ రాష్ట్ర నాయకుడు రెడ్యం వెంకటసుబ్బారెడ్డి మాట్లాడుతూ ఈ ఎన్నికలు కురుక్షేత్రం లాంటివన్నారు. కమలాపురం ఎమ్మెల్యేగా రవీంద్రనాథ్ రెడ్డి హ్యాట్రిక్ సాధించడం తథ్యమన్నారు. ఈ కార్యక్రమంలో వెంకట క్రిష్ణ, మండల కన్వీనర్ ఉత్తమారెడ్డి, రాజుపాళెం సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు ఎల్లమ్మ ఆలయం, శివాలయంలో ఎమ్మెల్యే పూజలు నిర్వహించారు. అనంతరం ఇంటింటి ప్రచారం నిర్వహించి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు.

కమలాపురంలో:

కమలాపురం పట్టణంలో హార్టికల్చర్ స్టేట్ అడ్వైజర్ సంబటూరు ప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో మేస్త్రీ గంగన్నతో సహా 20 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరాయి. వారికి ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ఈడిగపల్లెలో...

ఈడిగపల్లెలో నియోజకవర్గ నాయకుడు సాయినాథ శర్మ ఆధ్వర్యంలో ఈడిగపల్లెకు చెందిన జగన్నాథరెడ్డి, క్రిష్ణయ్య, సూర్య నారాయణరెడ్డి, డి రెడ్డయ్య, రమణయ్య, భద్రయ్య, మురళీబాబు, గంగాధర్, సునీల్, శివారెడ్డి, నారాయణరెడ్డి, కె. చిన్నరెడ్డయ్య, పెద్ద రెడ్డయ్య తదితర 30 కుటుంబాలు వైఎస్సార్ సీపీలో చేరాయి. వారిని ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మనోహర్ రెడ్డి, వెంకట సుబ్బయ్య, తిరుపాలయ్య పాల్గొన్నారు.

టీడీపీ ప్రచారంలో ప్రభుత్వ ఉద్యోగి



ఇంటింటి ప్రచారంలో ప్రభుత్వ ఉద్యోగి శింగన సుబ్బరామిరెడ్డి

అట్లూరు : వేల రూపాయల జీతం తీసుకునే ప్రభుత్వ ఉద్యోగి విధులకు దుమ్మా కొట్టి టీడీపీ ప్రచారంలో పాల్గొనడం మండల వ్యాప్తంగా దుమారం లేపుతోంది. అట్లూరు మండలం వరికుంట గ్రామానికి చెందిన శింగన సుబ్బరామిరెడ్డి ముంపు బాధితుల కోటాలో పుట్టపర్తి జిల్లా కదిరి జలవనరుల శాఖలోని డివిజన్-9 కింద సబ్ డివిజన్-3లోని మదనపల్లిలో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం చేస్తున్నాడు. విధులకు దుమ్మా కొట్టి బద్వేల్ ఉమ్మడి బీజేపి అభ్యర్థిని గెలిపించాలంటూ బుధవారం అట్లూరు క్రాస్‌రోడ్డులోని పునరావాస కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తుండడం మండల వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఉద్యోగిపై చర్యలు తీసుకోవాలని మండల వాసులు కోరుతున్నారు.

10న ఏపీఎల్ సీజన్-3 క్రికెట్ ఎంపికలు

కడప స్పోర్ట్స్ : కడప నగరంలోని వైఎస్ రాజారెడ్డి-ఏసీఏ క్రికెట్ స్టేడియంలో ఈ నెల 10వ తేదీన ఆంధ్రా ప్రీమియర్ లీగ్ (ఏపీఎల్) సీజన్-3కి సంబంధించిన క్రికెట్ ఎంపికలు నిర్వహిస్తున్నట్లు ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి గోపీనాథ్‌రెడ్డి, సౌత్ జోన్ కన్వీనర్ ఎ.రెడ్డిప్రసాద్ తెలిపారు. ఏపీఎల్ సీజన్-3లో భాగంగా జూన్, జూలై నెలల్లో మూడు మ్యాచ్‌లు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ఎంపికల్లో కడప, కర్నూలు, అనంతపురం, చిత్తూరు, నెల్లూరు జిల్లాలకు సంబంధించిన క్రీడాకారులు పాల్గొనవచ్చని తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు తమ పేరు, పూర్తి వివరాలను ఏపీఎల్ప్లేయర్ రిజిస్ట్రేషన్ లింకులో సంబంధిత ధృవీకరణ పత్రాలతో ఈనెల 9వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు.

Format C-1

(for candidate to publish in Newspapers, TV)

Declaration about criminal cases

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate: YEDUGURI SANDINTI AVINASH REDDY, S/o YS.Bhaskar Reddy, R/o D.No.3/9/76, Pulivendula Polymers, Near Venkatappa School Main Branch, Bakarapuram, Pulivendula, YSR Kadapa District - 516390.

Name of political party: **YUVAJANA SRAMIKA RYTHU CONGRESS PARTY**

Name of Election **21 KADAPA PARLIAMENTARY CONSTITUENCY GENERAL ELECTIONS 2024** (name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending criminal cases

Sl. No.	Name of Court	Case No. and date	Status of case(s)	Section(s) of Acts concerned and brief description of offence(s)
1	**Principle Special Sessions Judge for CBI Cases Nampally, Hyderabad, Telangana State**	**RC- (S)/2020/CBI/SC-III/ NEW DELHI, (crime No.84/2019) dated 15.03.2019, Pulivendula Police Station U/G, YSR District) SC.No.1/2023**	**For the compliance of U/Sec 207 Cr.P.C**	**Sec 120-B, IPC, Punishment for Criminal Conspiracy, Sec 302 IPC Punishment for Murder, Sec.201 IPC punishment for Disappearance of evidence of offence, or Giving false information to screen offender**
2	**Hon'ble Judicial Magistrate of 1st Class Mydukur. YSR District AP**	**Crime No.418 of 2018 dated 08.08.2018**	**Charge sheet is not filed**	**U/Sec 341 IPC Punishment for wrongful restrain, U/sec 188 of IPC disobedience to orders duly promulgated by public servants, and U/sec 34 of IPC acts done by several persons in furtherance of common intention.**

(B) Details about cases of conviction for criminal offences : NO

Sl. No.	Name of the Court and dates of orders	Description of offence & punishment imposed	Maximum punishment imposed
	NIL	NIL	NIL

House of people 21 Kadapa Parliamentary constituency

Sd/-
Yeduguri Sandinti Avinash Reddy

నాణ్యమైన స్టడీ మెటీరియల్‌తో దూరవిద్య



సమావేశంలో చర్చిస్తున్న డైరెక్టర్, బీఓఎస్ చైర్మన్లు, సభ్యులు

వైవీయూ : అత్యంత నాణ్యమైన సిలబస్‌తో యోగివేమన విశ్వ విద్యాలయం దూరవిద్య అందిస్తోందని సెంటర్ ఫర్ డిస్టెన్స్ అండ్ ఆన్‌లైన్ ఎడ్యుకేషన్ సంచాలకులు ఆచార్య కె.కృష్ణారెడ్డి తెలిపారు. తన ఛాంబర్‌లో బుధవారం ఆయన సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వైవీయూ దూరవిద్యకు సంబంధించి మొదటి సెమిస్టర్ స్టడీ మెటీరియల్ 48 టెక్ట్ బుక్స్ రూపకల్పన జరిగిందని తెలిపారు. 2, 3, 4 సెమిస్టర్ల స్టడీ మెటీరియల్ తయారీ గురించి చర్చించారు. ప్రతి విద్యార్థి డిగ్రీ, పీజీ రెగ్యులర్ కోర్సులతో పాటు దూరవిద్య కోర్సులను ఒకే అకడమిక్ ఇయర్లో చదువు కోవచ్చన్నారు. ఈ సమావేశంలో ప్రిన్సిపల్ ఆచార్య ఎస్.రఘునాథ్ రెడ్డి, డాక్టర్ శ్రీధర్ బాబు, తప్పెట రాంప్రసాద్ రెడ్డి, ఆచార్య పుత్తా పద్మ, ఆచార్య కంకణాల గంగయ్య, ఆచార్య ఎస్.ఈశ్వర రెడ్డి, ఆచార్య పి.రమాదేవి, విజయభారతి, అనిత పాల్గొన్నారు.

Format C-1
(for candidate to publish in Newspapers,TV)

Declaration about criminal cases
(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil)No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs.Union of India & Anr.)
Name and address of candidate : **Yeduguri Sandinti Jagan Mohan Reddy, Door No. 3-9-77, Pulivendla, YSR Kadapa District, Andhra Pradesh - 516390.**
Name of political party : **Yuvajana Sramika Rythu Congress Party**
Name of Election : **Andhra Pradesh State Legislative Assembly 2024**
*Name of Constituency : **129 - Pulivendla**

I Yeduguri Sandinti Jagan Mohan Reddy, candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

Sl. No	Name of court	Case No	Status of case	Section(s) of Acts concerned and brief description of offence(s)
1.	The Court of Principal Special Judge For CBI Cases, Hyderabad	SC No. 3 OF 2021	Consideration of charges	Section 4 R/W Section 3 Of Prevention Of Money Laundering Act, 2002. (I) Section 4: Punishment for money-laundering. (II) Section 3: The act of money laundering.
2.	The Court of Principal Special Judge For CBI Cases, Hyderabad	SC No. 2 OF 2021	Consideration of charges	Section 4 R/W Section 3 Of Prevention Of Money Laundering Act, 2002. (I) Section 4: Punishment for money-laundering. (II) Section 3: The act of money laundering.
3.	The Court of Principal Special Judge For CBI Cases, Hyderabad	SC No. 1 OF 2021	Consideration of charges	Section 4 R/W Section 3 Of Prevention Of Money Laundering Act, 2002. (I) Section 4: Punishment for money-laundering. (II) Section 3: The act of money laundering.
4.	The Court of Principal Special Judge For CBI Cases, Hyderabad [Previous Court: The Court of the Metropolitan Sessions Judge, Nampally, Hyderabad]	SC No. 1 OF 2020 [OLD CASE NO. SC No. 92 OF 2016]	Consideration of charges	Section 4 R/W Section 3 And Section 8 (5) Of Prevention Of Money Laundering Act, 2002. (I) Section 4: Punishment for money-laundering. (II) Section 3: The act of money laundering. (III) Section 8 (5): Where on conclusion of a trial for any scheduled offence, the person concerned is acquitted, the attachment of the property or retention of the seized property or record under sub-section (3) and net income, if any, shall cease to have effect.
5.1	Judge, SPL. Court for Trial of cases relating to elected MPs and MLAs, Vijayawada cum VIII Addl. District and Sessions Judge cum V Addl. Metropolitan Sessions Judge, Vijayawada, Krishna District	C.C. No. 33 of 2018	For Appearance	Sections 499, 500, 501, 502 r/w Section 34 of Indian Penal Code, 1860 (I) Section 499 of IPC: Defamation. (II) Section 500 of IPC: Punishment for Defamation. (III) Section 501 of IPC: Printing or engraving matter known to be defamatory. (IV) Section 502 of IPC: Sale of printed or engraved substance containing defamatory matter. (V) Section 34 of IPC: Acts done by several persons in furtherance of common intention.
6.	The Court of Principal Special Judge for CBI Cases, Hyderabad	SC No. 2 OF 2018	Consideration of Charges	Section 4 r/w Section 3 of Prevention of Money Laundering Act, 2002. (I) Section 4: Punishment for money-laundering. (II) Section 3: The act of money laundering.
7.	The Court of Principal Special Judge for CBI Cases, Hyderabad	SC No. 1 OF 2018	Consideration of Charges	Section 4 r/w Section 3 of Prevention of Money Laundering Act, 2002. (I) Section 4: Punishment for money-laundering. (II) Section 3: The act of money laundering.
8.	FIR filed with: Nandyala III Town Police Station, AP (No Cognizance taken yet)	FIR No.: 192/2017	Investigation Pending	Sections 188, 504,506 of Indian Penal Code And Section 125 of Representation Of People Act, 1951 (I) Section 188 of IPC: Disobedience to order duly promulgated by public Servant. (II) Section 504 of IPC: Intentional insult with intent to provoke breach of the peace. (III) Section 506 of IPC: Punishment for criminal intimidation. (IV) Section 125 of RPA, 1951: Promoting enmity between classes in connection with election.
9.	The Court of Principal Special Judge for CBI Cases, Hyderabad	SC No. 2 of 2017	Consideration of Charges	Section 4 R/W Section 3 of Prevention of Money Laundering Act, 2002 (I) Section 4: Punishment for money-laundering. (II) Section 3: The act of money laundering.
10.	FIR filed with: Nandyala III Town Police Station, AP (No Cognizance taken yet)	FIR No.: 177/2017	Investigation Pending	Section 125 of Representation of People Act, 1951. (I) Section 125 of RPA, 1951: Promoting enmity between classes in connection with election.
11.	FIR filed with: Kakinada III TOWN POLICE STATION AP (No Cognizance taken yet)	FIR No.: 122/2017	Investigation Pending	Sections 153A & 506 of Indian Penal Code, 1860 (I) Section 153A of IPC, 1860: Promoting enmity between different groups on ground of religion, race, place of birth, residence, language, etc., and doing acts prejudicial to maintenance of harmony. (II) Section 506 of IPC, 1860: Punishment for Criminal Intimidation.
12.	FIR filed with: Police Station Ramagiri (No Cognizance taken yet)	FIR No.: 23/2016	Investigation Pending	Sections 116, 153A, 500 OF Indian Penal Code, 1860. Section 116 of IPC, 1860: Abetment of offence punishable with imprisonment-if offence be not committed. Section 153A of IPC, 1860: Promoting enmity between different groups on ground of religion, race, place of birth, residence, language, etc., and doing acts prejudicial to maintenance of harmony. Section 500 of IPC, 1860: Punishment for Defamation.
13.	FIR filed with: POLICE STATION: MANGALAGIRI (R), GUNTUR URBAN	FIR No. 59/2016	Investigation Pending	Sections 425, 427, 505(II) R/W 24 OF Indian Penal Code, 1860 (I) Section 425 of IPC: Mischief. (II) Section 427 of IPC: Mischief causing damage to the amount of fifty rupees. (III) Section 505(ii) of IPC: Statements conducing to public mischief by creating or promoting enmity, hatred or ill-will between classes (IV) Section 24: Dishonestly
14.	FIR filed with: Police Station, Ponnur Rural, Guntur (No Cognizance taken yet)	FIR No.: 45/2016	Investigation Pending	Sections 500 and 501 of Indian Penal Code, 1860 (I) Section 500 of IPC: Punishment for Defamation. (II) Section 501 of IPC: Printing or engraving matter known to be defamatory
15.	The Court Of Principal Special Judge For CBI Cases, Hyderabad	SC No. 2 of 2016	Consideration of Charges	Section 4 r/w section 3 of prevention of money laundering act, 2002. (I) Section 4: Punishment for money-laundering. (II) Section 3: the act of money laundering.
16.	The Court of Principal Special Judge For CBI Cases, Hyderabad Previous Court: The Court of The Metropolitan Sessions Judge, Nampally, Hyderabad	New Case No. SC No. 1 of 2016 Old Case No. SC No. 106 of 2015	Consideration of Charges	Section 3, 4 & 8(5) Of Prevention of Money Laundering Act (I) Section 3: Offence of money-laundering. (II) Section 4: Punishment for money-laundering. (III) Section 8 (5): Where on conclusion of a trial for any scheduled offence, the person concerned is acquitted, the attachment of the property or retention of the seized property or record under sub-section (3) and net income, if any, shall cease to have effect.
17.	The Court of Hon'ble Principal Special Judge For CBI Cases, Hyderabad	C.C no. 26 of 2014	Consideration of Charges	Section 120-b, 420, 409 of IPC and u/Sec 11, 13(2) r/w 13 (1) (c) & (d) of Prevention of Corruption Act, 1988. (I) Section 120-B: Punishment of Criminal Conspiracy. (II) Section 420: Cheating and dishonestly inducing delivery of property. (III) Section 409: Criminal breach of trust by public servant, or by banker, merchant or agent. (IV) Section 11, 13 (2) r/w 13 (1) (c) & (d) of Prevention of Corruption Act: a) Section 11 of PC Act: Public servant obtaining valuable thing. (b) Section 13 (2): Punishment for Criminal misconduct by a Public Servant. (c) Section 13 (1) (c) & (d): Criminal misconduct by a Public Servant.
18.	FIR filed at Saroor Nagar Police Station, Cyberabad, Hyderabad (No Cognizance taken yet)	FIR No.: 861/2013	Pending Investigation	Section 3 Of Prevention Of Insults To Honour Act, 1971 Section 3 of Prevention of Insults to Honour Act, 1971: Prevention of singing of Indian National Anthem

–మిగతా 10వ పేజీలో..

బి.కొత్తకోటలో కుండపోత వర్షం

బి.కొత్తకోట : బి.కొత్తకోటలో మండలంలో బుధవారం తెల్లవారుజాము భారీ వర్షాలు కురిశాయి. బి.కొత్తకోటలో 80 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదవగా పర్యాటక కేంద్రం హార్సిలీహిల్స్‌పైనా భారీ వర్షం కురిసింది. బి.కొత్తకోటలో తెల్లవారుజాము రెండున్నర గంటలకు మొదలైన వర్షం తెల్లవారే దాక కురుస్తూనే ఉంది. భారీ వర్షానికి వీధులన్నీ జలమయమయ్యాయి. రెండు నుంచి మూడు అడుగుల ఎత్తులో వర్షంనీరు ప్రవహించింది. మురికినీటి కాలువల్లో వర్షంనీరు పట్టకపై వీధుల్లో ప్రవహించడంతో చెత్త చెదారంపై వీధుల్లో నిండిపోయింది. ఈ వర్షాలకు కుంటలు, చెరువుల్లోకి నీళ్ల చేరాయి. పంటలకు నష్టం వాటిల్లినట్టు సమాచారం అందలేదని వ్యవసాయశాఖ అధికారులు చెప్పారు. ఈ వర్షాలతో విద్యుత్‌శాఖకు నష్టం వాటిల్లింది. బి.కొత్తకోటలో పలుచోట్ల విద్యుత్ సరఫరా లైన్లు తెగిపోవడంతో సరఫరా నిలిచిపోయింది. ఉదయం 9 గంటలకు సరఫరా పునరుద్దరణ అయ్యింది. గట్టులో రెండు, బడికాయలపల్లెలో మూడు, బి.కొత్తకోటలో మూడు విద్యుత్ స్థంభాలు నేలకొరిగాయి. దీనితో ఈ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. గట్టులో రెండు, చలిమామిడిలో ఒకటి, బడికాయలపల్లెలో రెండు, బీర ంగిలో ఒక విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లకు నష్టంవాటిల్లింది. దీనితో రూ.2.50 నుంచి రూ.3 లక్షల వరకు నష్టం వాటిల్లిందని డిస్కం ఏఈ గిరిబాబు తెలిపారు.

-9వ పేజీ తరువాయి

19.	Court Of Hon'ble Principal Special Judge For CBI Cases, Hyderabad	C.C NO. 28 of 2013	Consideration of Charges	Section 120-B R/W 420, 468, 471 Indian Penal Code, 1860 & Sec. 9 Of Prevention Of Corruption Act, 1988 (I) Section 120-B r/w 420 of IPC: a) Section 120-B: Punishment of Criminal Conspiracy. b) Section 420 : Cheating and dishonestly inducing delivery of property. (II) Section 468: Forgery for purpose of cheating. (III) Section 471: Using as genuine a forged (document or electronic record) (IV) Section 9 of Prevention of Corruption Act: Taking gratification, for exercise of personal influence with public servant.
20.	Court of Hon'ble Principal Special Judge For CBI Cases, Hyderabad	C.C NO. 27 of 2013	Consideration of Charges	Section 120-B, 420 of Indian Penal Code & Sec.9 of Prevention of Corruption Act, 1988. (I) Section 120-B: Punishment of Criminal Conspiracy. (II) Section 420: Cheating and dishonestly inducing delivery of property. (III) Section 9 of Prevention of Corruption Act: Taking gratification, for exercise of personal influence with public servant.
21.	Court of Hon'ble Principal Special Judge For CBI Cases, Hyderabad	C.C NO. 26 of 2013	Consideration of Charges	Section 120-B r/w 420 of Indian Penal Code, 1860 & Sec.9 of Prevention of Corruption Act, 1988. (I) Section 120-B r/w 420 of IPC: a) Section 120-B: Punishment of Criminal Conspiracy. b) Section 420: Cheating and dishonestly inducing delivery of property. (II) Section of Prevention of Corruption Act: Taking gratification, for exercise of personal influence with public servant.
22.	Court of Hon'ble Principal Special Judge For CBICases, Hyderabad	C.C NO. 25 of 2013	Consideration of Charges	Section 120-B, 420 Indian Penal Code, 1860 And 107 Of IPC r/w 13(2) r/w 13(1) (D) Prevention of Corruption Act. (I) Section 120-B: Punishment of Criminal Conspiracy. (II) Section 420: Cheating and dishonestly inducing delivery of property. (III) Section 107 of IPC r/w 13 (2) r/w 13 (1) (d) Prevention of Corruption of Act: (a) Section 107 of IPC: Abetment of a thing. (b) Section 13 (2) of P.C.Act: Punishment for Criminal misconduct by a Public Servant. (c) Section 13 (1) (d): Criminal misconduct by Public Servant
23.	Court of Hon'ble Principal Special Judge For CBI Cases, Hyderabad	C.C NO. 24 of 2013	Consideration of Charges	Section 120-B r/w 420, 420 of Indian Penal Code, 1860 And Sec.9 & 12 of Prevention of Corruption Act, 1988 I) Section 120-B r/w 420 of IPC: a) Section 120-B: Punishment of Criminal Conspiracy. b) Section 420: Cheating and dishonestly inducing delivery of property. (II) Section 420: Cheating and dishonestly inducing delivery of property. (III) Section 9 & 12 of Prevention of Corruption Act: a) Section 9: Taking gratification, for exercise of personal influence with public servant. b) Section 12: Punishment for abetment of offences defined in Section 7 or 11 of PC Act.
24.	Court of Hon'ble Principal Special Judge For CBI Cases, Hyderabad	C.C NO. 12 of 2013	Consideration of Charges	Section 120-B, 420 of Indian Penal Code, 1860 And Section 9 of Prevention of Corruption Act (I) Section 120-B r/w 420 of IPC: a) Section 120-B: Punishment of Criminal Conspiracy. b) Section 420: Cheating and dishonestly inducing delivery of property. (II) Section 420: Cheating and dishonestly inducing delivery of property. (III)Section 9 of Prevention of Corruption Act: Taking gratification, for exercise of personal influence with public servant.
25.	Court of Hon'ble Principal Special Judge For CBI Cases, Hyderabad	C.C NO. 14 of 2012	Consideration of Charges	Section 120-B, 420, 409 of Indian Penal Code, 1860 And Section 9 And 12 of Prevention of Corruption Act (I) Section 120-B: Punishment of Criminal Conspiracy. (II) Section 420: Cheating and dishonestly inducing delivery of property. (III) Section 409: Criminal breach of trust by public servant, or by banker, merchant or agent. (IV) Section 9 & 12 of Prevention of Corruption Act: a) Section 9: Taking gratification, for exercise of personal influence with public servant. b) Section 12: Punishment for abetment of offences defined in Section 7 or 11 of PC Act.
26.	Court of Hon'ble Principal Special Judge For CBI Cases, Hyderabad	C.C NO. 10 of 2012	Consideration of Charges	Section 120-B, 420 & 471 of Indian Penal Code And Section 9 & 12 of Prevention of Corruption Act (I) Section 120-B: Punishment of Criminal Conspiracy. (II) Section 420: Cheating and dishonestly inducing delivery of property. (III) Section 471: Using as genuine a forged (document or electronic record) (IV) Section 9 & 12 of Prevention of Corruption Act: a) Section 9: Taking gratification, for exercise of personal influence with public servant. b) Section 12: Punishment for abetment of offences defined in Section 7 or 11 of PC Act.
27.	Court of Hon'ble Principal Special Judge For CBI Cases, Hyderabad	C.C NO. 9 of 2012	Consideration of Charges	Section 120-B r/w 420, 420 & 471 Of Indian Penal Code, 1860 (I) Section 120-B r/w 420 of IPC: a) Section 120-B: Punishment of Criminal Conspiracy. b) Section 420: Cheating and dishonestly inducing delivery of property. (II) Section 420 & 471 of IPC: a) Section 420: Cheating and dishonestly inducing delivery of property. b) Section 471: Using as genuine a forged (document or electronic record)
28.	Court of Hon'ble Principal Special Judge For CBI Cases, Hyderabad	C.C NO. 8 of 2012	Consideration of Charges	Section 12 r/w 11 of Prevention of Corruption Act and Section 120-B r/w 420 Of Indian Penal Code, 1860 (I) Section 12 r/w 11 of Prevention of Corruption Act: (a) Section 11: Public servant obtaining valuable thing, without consideration from person concerned in proceeding or business transacted by such public servant. (b) Section 12: Punishment for abetment of offences defined in Section 7 or 11 of P.C. Act. (II) Section 120 B R/w 420 of I.P.C: a) Section 120 B: Punishment of Criminal Conspiracy. b) Section 420: Cheating and dishonestly inducing delivery of property.
29.	FIR Filed With Police Station, Vempalle Police Station Andhra Pradesh No Cognizance taken yet	F.I.R No.114/2008	Investigation Pending	Section 177 Of Motor Vehicles Act, 1988 & Section 34 of Indian Penal Code, 1860. (I) Section 177 of Motor Vehicles Act, 1988: General provision for punishment of offences (II) Section 34 of Indian Penal Code: Acts done by several persons in furtherance of common intention

(B) Details about cases of conviction for criminal offences

Sl. No.	Name of Court & date(s) of order(s)	Description of offence(s) & punishment imposed	Maximum Punishment Imposed
NOT APPLICABLE			